## హైడ్రాకు సామాన్యులు దిగులు పడొద్దు

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు వినతిపత్రం అందజేస్తున్న లింగోజిగూడ కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

చంపాపేట, ఆగస్టు 26 : హైడ్రా ఆధ్వర్యంలో చేపడుతున్న అక్రమ నిర్మాణాల కూల్చి వేతలతో సామన్య ప్రజలు దిగులు చెందొద్దని కాంగ్రెస్ జీహెచ్ఎంసీ ఫ్లోర్‌లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఈ విషయమై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను కలిసి వినతి పత్రం అందజేసినట్లు సోమవారం తెలిపారు. భూ ఆక్రమణదారులు చెరువులు, కుంటలను ఆక్రమించి బహుళ అంతస్తులు నిర్మించుకుని చెరువులను కనుమరుగు చేస్తున్న బడాబాబుల భవనాల కూల్చి వేతలకు తాము సహకరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఇచ్చిన వినతిలో పేర్కొనట్లు వివరించారు. చెరువు, కుంటలను ఆనుకుని సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఎక్కడైనా చిన్నపాటి ఇండ్లు నిర్మించుకుని ఉండేవారి ఇండ్లను కూల్చొద్దని కమిషనర్ రంగనాథ్‌ను కోరినట్లు వివరించారు. ఇందుకు కమిషనర్ రంగనాథన్ సానుకూలంగా స్పందించిచారని వివరించారు. సరూర్‌నగర చెరువును ఆనుకుని గతంలో కొందరు వెంచర్లు చేసి పాట్లు అమ్మగా లింగోజి గూడ డివిజన్ తపోవన్ కాలనీ, సింగరేణి కాలనీల పేదలు బ్యాంకుల ద్వారా రుణాలు పొంది ఇండ్లు నిర్మించుకొని నేటికీ బ్యాంకులకు రుణాలను చెల్లిస్తున్నట్లు కమిషనర్‌కు వివరంచినట్లు ఆయన తెలిపారు.

## కృష్ణస్వామి అడుగుజాడల్లో నడవాలి

కృష్ణస్వామి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కందుకూరు, ఆగస్టు 26 : స్వాతంత్ర్య సమరయోధుడు, హైదరాబాద్ మాజీ మేయర్ కొర్వి కృష్ణస్వామి పేరిట యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని ముదిరాజ్ మహాసభ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఆయన జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో కృష్ణస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించినట్లే బీసీ డిక్లరేషన్‌ను అమలు చేసి ముదిరాజ్‌లను బీసీడీ నుంచి బీసీఏలోకి మార్చాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్ మహాసభ నాయకులు ఎడ్ల బాబురావు ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ కాకి రాములు ముదిరాజ్, కొర్వి సురేందర్‌ముదిరాజ్, మల్లేశ్‌ముదిరాజ్, పులగాజుల జంగయ్యముదిరాజ్, ఎడ్ల మహేందర్ ముదిరాజ్, ప్రవీణ్ ముదిరాజ్, మదన్‌మోహన్ ముదిరాజ్, నర్సింహముదిరాజ్, రాంచంద్రయ్య ముదిరాజ్ పాల్గొన్నారు.

# నాలా పనులు త్వరగా పూర్తిచేయండి

ఆర్‌సీఐ రోడ్డులో స్థానికులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి. సబితారెడ్డి

- ఎమ్మెల్యే పి. సబితారెడ్డి

బడంగ్‌పేట, ఆగస్టు 26 : ముంపు సమస్య శాశ్వతంగా పరిష్కారం కావాలంటే ఎస్ఎన్‌డీపీ నాలా పనులు త్వరగా పూర్తి చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి. సబితారెడ్డి అధికారులను కోరారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆర్‌సీఐ రోడ్డు పై పొంగుతున్న డ్రైనేజీ, ఎస్ఎన్‌డీపీ నాలా పనులను మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కార్పొరేటర్లు, అధికారులతో కలిసి పరిశీలించారు. పనులు జాప్యం ఎందుకు అవుతున్నాయని అధికారులను ప్రశ్నించారు. నాలా పనులు పూర్తి కాకపోతే ముంపు సమస్య అలానే ఉంటుందన్నారు. అవుట్ లెట్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని చెప్పిన్నప్పటికీ ఎందుకు జాప్యం చేస్తున్నారన్నారు. సత్యసాయినగర్, మిథిలానగర్ ముంపునకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కాలనీలు ముంపు బారిన పడకుండా జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జ్ఞానేశ్వర్, కార్పొరేటర్లు అర్కల భూపాల్ రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, రాజేందర్‌రెడ్డి, రేఖాలక్ష్మన్, సురేఖ రమేశ్, సిద్దాల పద్మ అంజయ్య, రమేశ్, బీఆర్ఎస్ పార్టీ మీర్‌పేట అధ్యక్షుడు అర్కల కామేశ్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేశ్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## తెలంగాణ సంస్కృతికి బోనాలు ప్రతీక

నేదునూరులో జరిగిన బోనాల ఉత్సవాల్లో నర్సింహారెడ్డి

కందుకూరు, ఆగస్టు 26 : తెలంగాణ సంస్కృతికి బోనాలు ప్రతీక అని టీయూఎఫ్ఐడీసీ రాష్ట్ర చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి తెలిపారు. మండల పరిదిలోని నేదునూరు గ్రామంలో బోనాల సందర్భంగా సోమవారం జరిగిన ఉత్సవాల్లో ఆయన పాల్గొని ఆలయలో ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. మాట్లాడుతూ, బోనాల పండగా అడపడుచులకు ఎంతో పవిత్రమైనదని తెలిపారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం బోనాల పండగకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైఎస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్. మండల కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ ఎండీ అష్జల్ బేగ్, నాయకులు బాబు, గంగుల సంజీవరెడ్డి, దర్శన, కుమార్, రాములు, గణేశ్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ దయ ప్రజలపై ఉండాలి

కందుకూరు, ఆగస్టు 26 : అమ్మ చల్లని చూపు ప్రజలపై ఉండాలని మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని జైత్వారం, బాచుపల్లి, నేదునూరు, మాన్యగూడ గ్రామాల్లో జరిగిన బోనాల ఉత్సవాల ముగింపు కార్యక్రంలో ఆయన పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ జిల్లాపరిషత్ ఫ్లోర్ లీడరు ఏనుగు జంగారెడ్డి, మాజీ అధ్యక్షుడు క్రిష్ణనాయక్, మండల కో ఆర్డినేటర్ ఎండీ అష్జల్ బేగ్, దేప బాస్కర్‌రెడ్డి, బొక్క భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



ఉత్సవాల్లో పాల్గొన్న లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న ప్రభాకర్‌రెడ్డి

## ఘనంగా చిలక నరసింహారెడ్డి జన్మదినం

నరసింహారెడ్డిని సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ఆర్కేపురం, ఆగస్టు 26 : టీఎన్జీవో మార్కెట్ కమిటీ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చిలక నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఎన్టీఆర్‌నగర్ వ్యవసాయ మార్కెట్‌లో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో మార్కెట్ శాఖ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని నరసింహారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేప భాస్కర్‌రెడ్డి, చిలక ఉపేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## 'మానస' ను సందర్శించిన కెన్యా క్రీడాకారులు




మానసిక దివ్యాంగుల చిన్నారులతో కెన్యా క్రీడాకారులు

ఆర్కేపురం, ఆగస్టు 26 : కెన్యా క్రీడాకారుల బృందం సోమవారం కొత్తపేటలోని మానసిక చిన్నారుల ఆరోగ్య వైకల్యాల అధ్యయన సంస్థ, ప్రత్యేక పాఠశాలను సందర్శించారు. మానసిక వైకల్యం ఉన్న పిల్లలకు అందిస్తున్న చికిత్సలు, అక్కడున్న సదుపాయాలను ప్రతినిధులను పరిశీలించారు. హైదరాబాద్ రన్నర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కెన్యాకు చెందిన మారథాన్ రన్నర్స్ ఎజికిల్ కిప్కోరిర్, షీలా చెలంగాట్, జేనిత్ కిప్టు, హమింగ్టన్ చెరోప్‌లు పాల్గొన్నారు. వీరు 25 ఆగస్టున జరిగిన ఎన్.ఎం.డి.సి.హైదరాబాద్ మారథాన్ 2024 పోటీలలో వివిధ పథకాలు గెలుపొందారు. కృష్ణాష్టమి సందర్భంగా మానసిక దివ్యాంగులైన చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషాలతో అలరించారు. ఎన్.ఎం.డి.సి.హైదరాబాద్ మారథాన్ 2024 నందు స్వచ్ఛంద సంస్థ భాగస్వామిగా ఉన్న మానసకు దాతల ద్వారా రూ.5 లక్షలు సమకూరినందుకు అందుకు సహకరించిన హైదరాబాద్ రన్నర్స్ అసోసియేషన్‌కు మానస కోశాధికారి తేరా మధన్‌మోహన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రన్నర్స్ అసోసియేషన్ ప్రతినిధులు రాజేశ్ వెట్చ, స్మిత చామిలింగ్, కె.సుందర్‌నాగేశ్, విజిగీష, గౌతమ్, ప్రిన్సిపల్ లింగాల లక్ష్మి తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సాయం..

కందుకూరు, ఆగస్టు 26 : తోటి విద్యార్థి కుటుంబానికి అలనాటి విద్యార్థులు ఆర్థిక సాయం చేసి ఆదుకున్నారు. మండల కేంద్రంలో నివాసం ఉండే ఆదిత్య శర్మ కొంత కాలంగా అనారోగ్యంతో ఇబ్బందులు పడుతూ, సోమవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న 2002-2003వ విద్యా సంవత్సరంలో కందుకూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న అలనాటి విద్యార్థులు ఆంజనేయులు, శివ లింగాచారి, మనోహర్, రమేశ్, మల్లేశ్ తదితరులు ముందుకు వచ్చి రూ, 16,500 వారి కుంటుంబ సభ్యులకు అందజేశారు.

# కన్నుల పండువగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

కందుకూరు, ఆగస్టు 26 : శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను నియోజకవర్గంలో ఘనంగా జరుపుకున్నారు. కొత్తగూడ, జైత్వారం, పులిమామిడి, దన్నారం తదితర గ్రామాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్నారులకు శ్రీకృష్ణుని వేశధారణ చేసి ఉట్లను కొట్టించి, వేడుకలను నిర్వహించారు.

**చంపాపేట :** శ్రీకృష్ణాష్టమి సందర్భంగా చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలోని శ్రీకృష్ణ మందిరంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు.

**మన్సూరాబాద్ :** కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని నాగోల్ డివిజన్ పరిధి శ్రీసాయినగర్ కాలనీలోని శ్రీదుర్గాదేవి దేవాలయంలో శ్రీకృష్ణుడి విగ్రహానికి పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై కృష్ణజన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీదుర్గాదేవి దేవాలయ కమిటీ చైర్మన్ పోచబోయిన గణేశ్‌యాదవ్, సహారాస్టేట్స్ ఉత్సవాల అడ్‌హక్ కమిటీ సభ్యులు తుల సమ్మ, వెంకట్‌రెడ్డి, సౌభాగ్యలక్ష్మి, కన్నా మహేశ్, పృథ్వీ, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సైదాబాద్ :** శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మలక్‌పేట పట్టన్‌లోని శ్రీ హరిహర మైసమ్మ క్షేత్రం, సైదాబాద్ పూసల బస్తీలోని శ్రీ పద్మావతి అలివేలుమంగా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, సైదాబాద్ ఎస్బీహెచ్-ఏ కాలనీ పార్క్‌లోని మాధవ నిలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. అనసూయమ్మ ధర్మ నిలయంలో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించి చిన్నారులకు నోట్ బుక్స్, పండ్లు, మిఠాయిలను పంపిణీ చేశారు. సైదాబాద్ ఎస్బీహెచ్-ఏ కాలనీ పార్క్‌లోని మాధవ నిలయంలో శ్రీకృష్ణుడి విగ్రహానికి కార్పొరేటర్ కొత్తకాపు అరుణారెడ్డి పూజలు చేశారు. కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

**మలక్‌పేట :** మూసారాంబాగ్‌లోని గణపతి దేవాలయంలో సోమవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ పూజలకు మహిళలు, భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉట్టి కొట్టేందుకు యువతీ, యువకులు పోటీ పడ్డారు. అనంతరం ఆలయంలో శ్రీకృష్ణుని భక్తి గీతాలపాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణపతి దేవాలయ కమిటీ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీపురం కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

**మాదన్నపేట :** కృష్ణాష్టమి వేడకలను పురస్కరించుకొని మాదన్నపేట గోశాలలో సోమవారం ఘనంగా గోపూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి గోశాల చైర్మన్ సహదేవ్‌యాదవ్, అధ్యక్షుడు ఉగాది మహేశ్ హాజరై గోపూజ చేశారు. ఈ కార్యక్రమంలో గోశాల నిర్మాణ దాత దాసరి శ్యామ్ కుమార్, సభ్యులు సుధీర్, వీరేందర్, నిరంజన్, వెంకట్‌రెడ్డి, శశిధర్ రెడ్డి, నాగరాజు, యోగి, బుచ్చిరెడ్డి, నాగరాజు, వరణ్ తదితరులు పాల్గొని గోవులకు పూజలు చేశారు.



రామకృష్ణాపురం కాలనీలో నిర్వహించిన ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

హరిహర మైసమ్మ క్షేత్రంలో శ్రీకృష్ణ, గోపికల వేశధారణలో చిన్నారులు

గణపతి దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భక్తులు

బాన్సూరివాలా కృష్ణ మందిరంలో... భక్తులు

మాదన్నపేటలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

కొత్తపేట యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్‌ను సత్కరించిన సంఘం అధ్యక్షుడు తోట శ్రీనివాస్‌యాదవ్, సురేశ్‌యాదవ్, గోపాల్ యాదవ్, కృష్ణ యాదవ్ -ఎల్బీనగర్

కొత్తపేట యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నిర్వహించిన అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త, మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాశ్‌గౌడ్, తోట శ్రీనివాస్ యాదవ్ తదితరులు - ఎల్బీనగర్

## బోరు వేస్తున్న డాక్టర్ వద్ద డబ్బులు డిమాండ్

### చైతన్యపురి పీఎస్ పరిధిలో ఘటన .. కేసునమోదు

ఎల్బీనగర్, ఆగస్టు 26 : విలేకరుల పేరుతో ఓ వైద్యుడిని బెదిరించిన వ్యక్తులపై చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో కేసు నమోదయ్యింది. సీఐ వెంకటేశ్వర్లు కథనం ప్రకారం.. చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలోని దుర్గానగర్‌కు చెందిన డాక్టర్ తన గృహ నిర్మాణం కోసం బోర్‌ను వేస్తుండగా సతీశ్, ఫణి అనే ఇద్దరు వ్యక్తులు ఆ ప్రాంతానికి వచ్చి తాము విలేకరుల మని బోరు వేయవద్దని, బోరు వేసుకోవాలంటే తమకు డబ్బులు ఇవ్వాలంటూ బెదిరింపులకు పాల్పడినట్లు తెలిపారు. దీంతో బాధితుడు చైతన్యపురి పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రన్నింగ్‌లో సత్తా చాటిన అక్షయరెడ్డి

రన్నింగ్‌లో మొదటి బహుమతి గెల్చుకున్న అక్షయరెడ్డిని అభినందిస్తున్న కోచ్ తదితరులు

ఆర్కేపురం, ఆగస్టు 26 : స్కూల్ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన తొమ్మిదవ ఓపెన్ నేషనల్ స్కూల్ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ 2024 పోటీలు రాజస్థాన్‌లో నిర్వహించారు. ఈ పోటీలో హైదరాబాద్ బడంగ్‌పేట్‌కు చెందిన సామల అక్షయరెడ్డి రన్నింగ్‌లో ప్రతిభ కనబరిచి మొదటి బహుమతిని గెలుచుకుంది. ఈ సందర్భంగా కోచ్ మహమ్మది బేగంకు అక్షయ రెడ్డి తండ్రి సామల శ్రీకాంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అక్షయరెడ్డి మాట్లాడుతూ రన్నింగ్‌లో మొదటి బహుమతి గెలుచుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా అక్షయరెడ్డిని కోచ్ తదితరులు అభినందించారు.

## బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులు

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 26: ఓయూ పరిధిలోని బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను మూడువారాల తరువాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.700 చొప్పున చెల్లించి, సెప్టెంబర్ 3లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 4వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి వచ్చే నెల 10వ తేదీలోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

## ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 26: ఓయూ పరిధిలోని ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలను సెప్టెంబర్ 4వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో చూసుకోవచ్చని సూచించారు.